

2 లో

వెలిగొండ ప్రాజెక్టు... ఒంగోలు విమానాశ్రయం ఏర్పాటు పై ముఖ్యమంత్రిని కలిసిన మాగుంట


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జనవరి : 16 గురువారం సంపుటి : 29 సంచిక : 14


### త్రిపురాంతకేశ్వర స్వామి, బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవార్లను దర్శించుకున్న

# హైకోర్టు న్యాయమూర్తి





అగ్ని న్యూస్,త్రిపురాంతకం (జనవరి 15):

శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానము, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మ వార్ల ఉభయ దేవస్థానములను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు వెంకట జ్యోతిర్మయి ప్రతాప వారి కుటుంబ సభ్యులు దర్శించుకొన్నారు. ఈ సందర్భం గా వారు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ న్యాయమూర్తి కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీస్సులు అందించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

### - స్వల్ప వ్యవధిలో అరెస్టు చేసిన పోలీసులు




అగ్ని న్యూస్,కంభం (జనవరి 15):

ఇటీవల జరిగిన హత్య కేసులో ముద్దాయిని పోలీసులు స్వల్ప వ్యవధిలో అరెస్టు చేశారు. ఈ కేసులో మృతురాలు అయిన నాగ అంజలి సుమారు ఆరు సంవత్సరాల నుండి కంభం లోని శ్రీ చైతన్య స్కూల్ నందు ఆయాగా పనిచే స్తున్నది. ముద్దాయి అయినా ఆరవీటి శివ రంగయ్య లారీ డ్రైవర్ గా పని చే స్తున్నాడు. శివ రంగయ్య తన భార్య అక్రమ సంబంధాలు కలిగి 2 లో

### కండరాల వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి

# చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ చేయూత






అగ్ని న్యూస్,
యర్రగొండపాలెం(జనవరి 15):

దర్శి పట్టణము నందు ఇంటెలిజెన్స్ విభాగంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న షేక్షావలి కుమార్తె ఎస్ ఎం ఎ టైప్ వన్ కండరాల వ్యాధితో బాధపడుతుండగా బెంగళూరులోని బాప్టిస్ట్ హాస్పిటల్ లో చేర్పించగా ఈ వ్యాధికి 16 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది అని తెలిపారు. కానిస్టేబుల్ గా పనిచేస్తున్న షేక్షావలి కి ఇంత మొత్తం చాలా కష్టం కనుక తన పాపను బ్రతికించవలసినదిగా ప్రభుత్వం వారిని, అన్ని స్వచ్ఛంద సంస్థలను కోరారు. ఈ విషయము తెలుసుకున్న ఫ్రెండ్స్ సభ్యులు తమ వంతు సహాయంగా రు. 7,000 రూపాయలు,విట్టా కోటేశ్వర్లు, ఆడిపి నాగయ్య, పబ్బిశెట్టి రవి, డమాం శ్రీనివాసులు, షేక్ ఇమ్రాన్ లు అదనంగా రు. 3,000 ఇచ్చారు. మొత్తం రు. 10,000 లు పాప చికిత్స నిమిత్తం విరాళం అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఇంత చిన్నారి పాపకు ఇలాంటి జబ్బు రావటం దురదృష్టకరమని ప్రభుత్వం వారు, స్థానిక స్థానికేతర స్వచ్ఛంద సంస్థలు మంచి మనసుతో విరాళములు ఇచ్చి ఆ చిన్నారి పాపకు మీ వంతు సహాయాన్ని అందించవలసినదిగా కోరారు.

# పట్టణం లో అట్టహాసంగా ముగ్గుల పోటీలు



### - విజేతలకు బంపర్ బహుమతులు




2 లో

## వెలిగొండ ప్రాజెక్టు... ఒంగోలు విమానాశ్రయం ఏర్పాటు పై ముఖ్యమంత్రిని కలసిన మాగుంట

మొదటి పేజి తరువాయి

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో చంద్రబాబు నాయుడుని, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలులో విమానాశ్రయ నిర్మాణం, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం మెడికల్ కాలేజి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరినట్లు ఎంపీ మాగుంట తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, సదరు పనులు పూర్తి చేయుటకు తప్పక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు అని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

మొదటి పేజి తరువాయి

ఉన్నదని అనుమానంతో ఆమెను చంపాలని నిర్ణయించుకున్నాడు. అతను అనుకున్న ప్రకారం ఆరవీటి నాగ అంజలి తన ఇంటిలోని దివాన్ కాట్ పై నిద్రిస్తున్న సమయంలో అదే అదునుగా భావించిన ఆరవీటి శివ రంగయ్య అతని భార్య గాఢ నిద్రలో ఉండగా అతను ముందుగానే ఇంటిలోకి తెచ్చి పెట్టుకున్న మొద్దు కర్ర తీసుకొని ఆమె ఎడమ కణత పై బలంగా కొట్టి చంపి పారిపోయాడు. జనవరి 14 వ తేదీన కంభం చెరువుకి వెళ్లే రోడ్డులో ఉన్న అంకాలమ్మ గుడి వద్ద కంభం సీఐ ముద్దాయిని అరెస్టు చేసిరిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ కేసును స్వల్ప వ్యవధిలోనే విచారణ పూర్తి చేసి ముద్దాయిని అరెస్టు చేయుటలో ప్రతిభ కనపరచిన కంభం సీఐ కే మల్లికార్జున రావు, కంభం ఎస్సై బి నరసింహారావు వారి సిబ్బందిని మార్కాపురం డిఎస్పి నాగరాజు అభినందించారు.

## పట్టణం లో అట్టహాసంగా ముగ్గుల పోటీలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం( జనవరి 15): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పూల సుబ్బయ్య కాలనీ ఏరియా లో ఉన్న 12,13,14,15 బ్లాక్ ల తెదేపా నాయకుల నేతృత్వంలో ముగ్గుల పోటీలు బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వాషింగ్ మిషన్, గ్రైండర్, డ్రెస్సింగ్ టేబుల్ తో పాటు మరో ఏడు మంది విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందల నారాయణరెడ్డి తో పాటు ఆయన సోదరుడు టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్, ఆయా వార్డు ఇన్చార్జి లు, తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# విజేతగా నిలిచిన పెద్దారవీడు టీం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (జనవరి 15):

యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఎర్రగొండపాలెం లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి టోర్నమెంట్లో పెద్దారవీడు టీమ్ వర్సెస్ దేవరాజు గట్టు టీం తలపడగా పెద్దారవీడు టీమ్ దేవరాజుగట్టు టీం పై నిర్ణీత 8 ఓవర్లలో 78 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కి చేసిన దేవరాజుగట్టు టీమ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 66 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో దేవరాజుగట్టు టీమ్ పై పెద్దారవీడు టీం ఘన విజయం సాధించింది. పెద్దారవీడు టీం విజయంలో కీలక పాత్ర పోషించిన వేశపోగు కరుణాకర్, గొట్టం శివారెడ్డి, అల్లు నాగార్జున రెడ్డి కి ఎర్రగొండపాలెం వైసిపి నాయకులు బహుమతులు అందజేశారు. . పెద్దారవీడుటీం లో మంచి ప్రదర్శన చూపి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెల్చుకున్న వేశపోగు కరుణాకర్ కు విజయం సాధించిన పెద్దారవీడు టీంకు పెద్దారవీడు యువజన విభాగ యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్ అభినందనలు తెలిపారు.

## టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో...

# విజయవంతంగా ముగిసిన డి పి ఎల్ టోర్నమెంట్





అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 15):

సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని దరిమడుగు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. నాలుగు రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో విరాట్ జుట్టు పై శ్రీరామ్ జుట్టు గెలిపొందింది. ఫైనల్ మ్యాచ్ లో శ్రీరామ్ జుట్టు, విరాట్ జట్టు తలపడగా విరాట్ జట్టు పై ఫైనల్ మ్యాచ్ లో శ్రీరామ్ జట్టు విజేతగా నిలిచారు. దీంతో విన్నర్ జట్టుకు నగదుతో పాటు ట్రోఫీని,రన్నర్ జట్టుకు నగదుతో పాటు ట్రోఫీని మండల అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గెలిపొందిన జట్టు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువకులకు దరిమడుగు ప్రీమియర్ లీగ్ నిర్వాహకులకి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. గ్రామ యువతను ప్రోత్సహించిన టిడిపి మండల అధ్యక్షులు జవ్వాజి రామానుజల రెడ్డికి వారు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి బహుమతి పదివేల రూపాయలు నగదు ను అందజేసిన వారు జార్జ్ కాలేజ్ ఏవో జవ్వాజి రామానుజుల రెడ్డి, రెండోవ బహుమతి 5000 రూపాయలు అందజేసిన తొలిచూరి అల్లూరయ్య, బొడ్డు చిన్న పెద్దన్న, బెస్ట్ సిరీస్ బెస్ట్ బౌలర్ బెస్ట్ రన్నర్స్ కి దూదేకుల ఖాజావలి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు గ్రౌండ్ శుభ్రం చేస్తూ యువకులకు క్రికెట్ ఆటకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసినటువంటి పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణారెడ్డి, నల్లారెడ్డి బ్రదర్స్, సింహాద్రి గుమ్మ నాగార్జున, గుమ్మ గంగరాజు, పల్లెబోయిన ఎర్రయ్య జనసేన నాయకులు దూదేకుల చిన్న కాసిం, జవ్వాజి. మల్లికార్జున రెడ్డి, మువ్వ కొండలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆటోలో మద్యం తాగుతున్న ఇద్దరు అరెస్ట్



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి15):

జిల్లా ఎస్ పి ఏ. ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. అందులో భాగంగా మార్కాపురం స్టేషన్ పరిధిలో ఆటోను రోడ్డుపై ఆపి, అందులో మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్సై రాజమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అరెస్ట్ చేశారు. వారిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.




## అయ్యప్ప స్వామి ఆలయంలో మకర జ్యోతి దర్శనం

### - భారీ సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (జనవరి 15):

శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర సంక్రాంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శబరిమలైలో ఏ విధంగా మకరజ్యోతి భక్తులకు దర్శనమిస్తుందో అలాగే అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం ఈ సందర్భంగా ఆలయ స్థల దాతలు బొగ్గరపు చంద్రశేఖర్( మణికంఠ.) బొగ్గరపు రమేష్. బొగ్గరపు శేషగిరి. ఆలయ అర్చకులు పి మల్లికార్జున శర్మ  అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శబరిమల మకర జ్యోతి భక్తులకు దర్శనం ఇచ్చిన అనంతరం శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కర్పూర మకర జ్యోతిని వెలిగించారు. అనంతరం ఆలయమంతా స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష మారుమోగింది. ఆలయమంతా విద్యుత్ దీపాలతోఅందంగా అలంకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి గుడి చుట్టూ మూడుసార్లు తిరుగుతూ స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే శరణం అయ్యప్ప భక్తులు పాటలు పాడుకుంటూ. అనంతరం టాక్టర్ పై ప్రతిష్టించి ప్రత్యేకంగా పూలమాలలతో అందంగా అలంకరించారు. అనంతరం గ్రామపురవీధులలో ఊరేగింపును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ గురు స్వాములు పొట్టి. సాంబ శివరావు. కమ్మ. వెంకటేశ్వర్లుఅలియాస్ పెద్ద పందు. మాల ధారణ అయ్యప్ప స్వాములు 41 రోజులు పాటు నిష్ట నియమాలు పాటించి అనంతరంశబరిమల  యాత్ర బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రావిక్రింది. రామారావు. గురిజేపల్లి. శ్రీనివాసాచారి. బొగ్గరపు మణీశ్వర్ .చల్లా వెంకట సుబ్బారావు. చిట్యాల. వేణుగోపాల్ రెడ్డి. అయ్యప్పభక్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన జిల్లా కబాడీ అసోసియేషన్ చైర్మన్

అగ్ని న్యూస్,ఒంగోలు (జనవరి 15):

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని, స్ఫూర్తిదాయక  వాతావరణం లో క్రీడలలో క్రీడాకారులు రాణించాలనిప్రకాశం జిల్లా కబాడీ అసోసియేషన్ చైర్మన్ ఎన్ చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ఒంగోలు మండలం కరవధిలో జరిగిన ఎన్టీఆర్ క్రీడా పరిషత్ జాతీయ స్థాయి మహిళా బీచ్ కబాడీ పోటీలు ఆయన లాంచనం గా ప్రారంభించారు. సినీ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేరుతో గ్రామీణ వాతావరణంలో సంక్రాంతి పండుగ రోజు క్రీడలు నిర్వహించటం ఆనందదాయకమని ఆయన అన్నారు. ఒంగోలు తాలూకా సిఐ అజయ్ బాబు మాట్లాడుతూ జయపజయాలను సమానంగా తీసుకొని క్రీడాకారులను పోటీ పడాలని కోరారు,సభా కార్యక్రమాల్లో స్థానిక వైద్యులు డాక్టర్ ఆర్ వి ఎస్ మల్లికార్జున్ రావు, జిల్లా కబాడీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూర్ణ చందర్రావు, కోశా ధికారి దాసరి రమేష్, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాసరావు, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ ఎన్వీఎస్ రఘు ప్రదీప్, పరిషత్ అధ్యక్షులు సిరిగిరి రంగారావు, సమన్వయకర్త సిరిగిరి అంజయ్య, ప్రముఖ న్యాయవాది జీ నరసింహారావు మన్నే శ్రీనివాసరావు, కరవది దేవస్థానాల ఈవో శ్రీనివాసరావు, కరవది వెంకటరంగయ్య, ఆదిశేషయ్య, గోలిమి వెంకట్రావు, కమిటీ సభ్యులు కొల్లూరి బాబురావు, అంచిపోగు వెంకటేశ్వరరావు, గొలిమి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రారంభ మ్యాచ్లో ప్రకాశం, కడప జిల్లా జట్టుపై గెలుపొందింది. మూడో మ్యాచ్లో నెల్లూరు, పొద్దుటూరు మ్యాచ్లో ప్రొద్దుటూరు గెలుపొందింది. రెండు రోజులపాటు జరిగే జాతీయస్థాయి మహిళా బీచ్ కబడ్డీ పోటీలకు వేలాదిగా ప్రేక్షకులు విచ్చేశారు

# నామినేటెడ్ పోస్టులు భర్తీ పై ఎదురు చూపులు..!

## - చాంతాడుల పెరుగుతున్న ఆశావహుల సంఖ్య



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిపోయింది. ఇప్పటికే రెండు, మూడు విడతలు నామినేటెడ్ పోస్టుల భర్తీ జరిగింది. ఇంకా కొన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి. పదవుల కోసం ఎదురు చూస్తున్న నేతలు పదుల సంఖ్యలో ఉన్నారు.కొందరు ఎమ్మెల్సీ కావాలని ఆశ పడుతుంటే మరికొందరు నామినేటెడ్ రేసులో దూకుడు మీదున్నారు. ఈ నేపథ్యంలో నెలాఖరులోగా మరోసారి పదవుల పందేరం స్టార్ట్ కానుందట. ఇంకా ఎన్ని కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించాల్సి ఉంది? ఏయే నేతలకు బెర్త్ దక్కబోతుంది?

### ఈసారి పదవులు వాళ్లకే..!

మూడో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇంకా 50కి పైగా కార్పొరేషన్ పోస్టులు ఖాళీగా ఉండటంతో..ఎవరెవరి యోగం దక్కబోతుందనేది ఉత్కంఠ రేపుతోంది. మరో 15 రోజుల్లో ఆశావహులకు గుడ్‌న్యూస్ రాబోతుందన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మిగిలిన నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తును కొలిక్కి తెచ్చిన బాబు, పవన్..టికెట్లు త్యాగం చేసిన వాళ్లకు..గెలుపు కోసం కష్టపడిన వాళ్లకు%ౌ%వైసీపీ తీరుపై గళమెత్తిన వాళ్లకు పదవులు ఇవ్వాలని భావిస్తున్నారట.

### పార్టీ కోసం త్యాగం చేసిన వారి ఎదురుచూపులు..

ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన కూటమి సర్కారు..తొలి జాబితాలో 21 మంది, సెకండ్ లిస్ట్‌లో 59 మందికి అవకాశం కల్పించింది. అయితే ఆ రెండుసార్లు కూడా..కొందరికి అవకాశం దక్కలేదు. ప్రధానంగా టీడీపీ నుంచి చాలామంది ఆశావహులు ఉన్నారు. ఎన్నికల సమయంలో సీట్లు వదులుకుని..పార్టీ కోసం త్యాగం చేసిన వారిలో చాలామంది నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు.మూడో విడత నామినేటెడ్ పోస్టుల జాబితాపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..ఇప్పటికే ఓ క్లారిటీకి వచ్చినట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. గత రెండు జాబితాల్లో జనసేన, బీజేపీల కంటే..టీడీపీ నేతలకే ఎక్కువగా పదవులు దక్కాయి. అయితే టీడీపీ నుంచి ఇంకా న్యాయం జరగలేదంటూ..మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు అసంతృప్తిలో ఉన్నారట. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..నామినేటెడ్ పోస్ట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇక అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది

### వర్మకు క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పోస్ట్?

ఇక గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..నామినేటెడ్ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మకు క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పోస్ట్ దక్కబోతుందని టాక్.దాదాపుగా ఇంకా 50 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో ఎస్సీ కమిషన్, ఉమెన్ కమిషన్, ఎస్టీ కమిషన్లు ఖాళీగా ఉన్నాయి. మినరల్ డెవలప్ మెంట్, బేవరేజెస్, ఆప్కాబ్, ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ కార్పొరేషన్, డైరీ, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ పదవులు ఇంకా భర్తీ కాలేదు.అలాగే అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్, నెడ్ క్యాప్, ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కనీస వేతనాల కార్పొరేషన్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా పలు కుల సంఘాల కార్పొరేషన్ కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి. టీటీడీ బోర్డులో మరి కొందరికి అవకాశం కల్పిస్తారని అంటున్నారు.ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ,పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు.

గన్ని ఆంజనేయులు పేరు ఆప్కాబ్ ఛైర్మన్ రేసులో వినిపిస్తుంది. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారు.

త్వరలో సహకార బ్యాంకు ఎన్నికలు రాబోతున్నాయి. వీటిలో జిల్లా స్థాయి ఛైర్మన్ పదవులకు ద్వితీయ స్థాయి నేతల పేర్లు పరిశీలిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మరికొందరు నేతలకు అవకాశం కల్పించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. త్వరలో మార్కెట్ కమిటీలను భర్తీ చేసే ఆలోచనలో ఉన్న కూటమి సర్కార్..ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు చేసింది.

అయితే కార్పొరేషన్ ఛైర్మన్ల విషయంలో ఇప్పటికే సీఎం చంద్రబాబు దగ్గరకు లిస్ట్ చేరిందంటున్నారు. ఈ నెల 19న చంద్రబాబు, లోకేశ్ దావోస్ పర్యటనకు వెళ్తున్నారని..25న తిరిగి వస్తారని చెప్తున్నారు. ఆ తర్వాత మూడో విడత నామినేటెడ్ లిస్ట్ ఏ సమయంలోనైనా రిలీజ్ అవుతుందని చెప్తున్నారు. చూడాలి మరి ఎవరెవరి నేతలకు కార్పొరేషన్ పదవులు దక్కబోతున్నాయనేది.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)